# మినీకథలు

ఆ రోజు అర్జంటుగా ఆఫీస్ పనిమీద బ్రీఫ్ కేస్‌లో ఓ జత బట్టలు కుక్కుకొని విజయవాడ బయలుదేరాను. అక్కడ ఆఫీసులో అడుగుపెట్టేసరికి కన్‌సర్న్‌డ్ క్లర్క్ సీటు ఖాళీగా వెక్కిరించింది నన్ను. తమాయించుకున్నాను. ఏమిటి సమాచారం అని ప్రక్కవాళ్ళను ఆరాతీస్తే ప్రొద్దున శెలవు పెట్టినట్లుగా చెప్పేసరికి నీరుగారి, మళ్ళీ మధ్యాహ్నం ఆఫీసుకి వస్తాడని తెలిసేసరికి ఊపిరివచ్చినట్లుగాఫీలయ్యాను.మధ్యాహ్నం దాకా వెయిట్ చేయాలి ఎలాగా అని వాచీ చూచుకొన్నాను. పదిగంటలయింది. దగ్గర్లో వున్న హోటల్లో దూరాను. బిల్ తెచ్చి కౌంటర్‌లో ఇచ్చాను పదినోటుతో. సదరు హోటల్ యజమాని చిల్లరఇస్తూ, మామూలు చిల్లరనోట్ల బంచ్‌లో నుంచి రెండు రూపాయల నోట్లు రెండు తీసి, మూడవ రెండు మాత్రము డ్రాయర్లో ఒక ప్రక్కనుంచి తీసి మొత్తము ఆరు రూపాయలు ఇచ్చాడు. మూడో రెండునోటు చూడగానే అది యెందుకు డ్రాయర్లో స్పెషల్‌గా చోటు చేసుకుందో అర్థమయింది.

నోటు మురికిగావుంది చిల్లులతో.

ఎంతమందికి అంటగట్టడానికి ప్రయత్నిస్తున్నాడో, వాళ్ళు వద్దంటే మళ్ళీ తిరిగి షెల్ఫ్‌లో స్పెషల్‌గా ఓ ప్రత్యేకమయిన చోట పెడుతున్నాడు కాబోలు మరొకళ్ళకు ఈజీగా అంటగట్టడానికి అనుకున్నాను.

సహజంగా తొందరపడి ఏదీ రిజెక్ట్ చేసే మనస్తత్వం కానందువలన యెక్కడోచోట మారక పోతుందా అని జేబులో వేసుకున్నాను. అతను రిలాక్స్ అయినట్టు

"హారి రాస్కెల్" అనుకొని మరొకటిచ్చాను.

సినిమాలో గ్రూప్‌సాంగ్‌లో ఎక్స్‌ట్రాల కన్నా హీరోయిన్‌ని అందంగా చూపెట్టడానికి సినిమావాళ్ళు పడిన పాట్లకు జాలేసింది. పిక్చర్ అయిందనిపించాను.



## రెండు నోటు

తోచింది నాకు. ఏం చేయాలో తోచలేదు. దగ్గర్లోవున్న థియేటర్‌కు మార్నింగ్‌షోకు వెళ్ళాను. కౌంటర్‌లో ఒకరెండు పాతది, ఒకరెండు క్రొత్తది మొత్తం నాలుగు రూపాయిలిచ్చి టికెట్ యిమ్మన్నాను. వాడు పాతనోటుని శల్యపరీక్షచేసి "లాభంలేదు మరొక నోటివ్వండి" అన్నాడు.

మురారి దుర్గాప్రసాద్

బయటకొచ్చి లెవల్‌గా గోల్డుస్పాట్ త్రాగి పాత రెండు కాగితమిచ్చాను. వాడు పెదవి "విరిచి మరొకటిమ్మన్నాడు. దగ్గర

---

వరా వూళ్ళో వున్న థియేటర్లోకి ఆ రోజే క్రొత్త సినిమా రావడంతో జరుగుతున్న క్లాస్ ఎగ్గొట్టి వచ్చి బుకింగ్‌లో నిలబడ్డాను. రాను రాను "క్యూ" పెరుగుతోంది. క్లాస్ అయిన తర్వాత కాలేజీ ఎగ్గొట్టి వచ్చిన ఆడపిల్లల గ్రూప్ నిరాశగా లైను వైపు చూస్తున్నారు. వాళ్ళు నా వైపు చూడగానే పళ్ళికిలించాను. వెంటనే మా క్లాస్‌మేట్ లతామణి వచ్చి "మాక్కూడా ఓ రెండు టిక్కెట్లు తెచ్చివ్వరూ—ప్లీజ్" అంది. టిక్కెట్లుసాధించి విజయ గర్వంతో కాలర్ సవరించుకొని తెచ్చాను.

సినిమా ఆరంభం అయేముందు లోపలికి దూరాను. అంతా అప్పటికే నిండిపోయి వుంది. సీట్లు వెతుకుతూ తిరుగుతున్నాను. ఓ ఇద్దరిమధ్య ఖాళీసీటు కనిపించింది. వెళ్ళి కూర్చోబోయాను.ఇద్దరూ కలిసి ప్రక్కకు నెట్టారు. "మా వాళ్ళు వచ్చేదుంది" అంటూ కర్కశంగా వినపడింది.



## ఓ సీటు కథ

వై. పార్థసారథి

వాళ్ళ ప్లాన్ నా కర్థమయింది. అంతా నిండాక యెవరైనా అమ్మాయి వస్తే సీటిచ్చి ఫోజులు పెట్టడానికి అని అర్థం చేసుకొన్నాను.

గబగబా ముందువరసలోకెళ్ళి లతమణితో ఈ విషయం చెప్పి ఆమెను పంపించాను.

లత వాళ్ళ దగ్గరకెళ్ళి "ఏమండీ ఈ సీటు ఖాళీయా" అంది కూర్చోబోయే దానిలా.

వాళ్ళిద్దరూ "అవును కూర్చోండి" అన్నారు ఆమెవైపు ఆశగా చూస్తూ.

వెంటనే లత "హరీ సీటు ఖాళీదట" అంటూ నన్ను పిలిచింది.

విజయగర్వంతో ఆ సీట్లో కూర్చుంటూ వాళ్ళవైపు చూశాను. సీటుకున్న నల్లరంగుతో వాళ్ళ ముఖం పోల్చడానికి ఓ క్షణం పట్టింది నాకు.

[redacted]

పాతనోట్లువుంటే ఖర్చుపెడదామన్న తెగింపు ఇంకెప్పుడూ రాదేమో. ఇట్లాగే రెండునోట్లు కోసం ఖర్చుపెడుతూపోతే ఇంటికి వెళ్ళ డానికి ఛార్జీలకు మిగలవు అనుకున్నాను.

రోడ్డుమీద ఆడపిల్లలవెనక ఛెళుకులు విసురుతున్నారు మగపిల్లలు.

"అబ్బ సిస్టర్ ఎంత తెల్లగా ఉందో— అదే-మీగౌను" అన్నదొక కంఠం.

"మీ పళ్ళే అంత అందంగాఉంటే...." అంటూ ఆపింది వేరొక కంఠం. చివరికి ఘొల్లు మన్నాయి మిగిలిన కంఠాలు.

'ప్చ్. కాలం పాడయిపోయింది' అను కున్నా. రెండు కాగితం మళ్ళీ గుర్తొచ్చింది. ఇట్లాగే నలిగిన ఒక నోటు తీసుకుని అది ఎవ్వరూ తీసుకొనకపోతే, ఆ విషయం పెళ్ళానికి తెలిస్తే కొంపలంటుకుంటాయని భయపడి ఆ నోటుని చింపేసిన మా పక్క నున్న రావుగారు గుర్తుకొచ్చేసరికి గుండె చెరువయింది.

లాభంలేదనుకొని ఇందాకటి హోటల్‌కి నడిచాను. కౌంటర్‌లో వ్యక్తి నా వంక అదోలా చూశాడు. బిల్, ఆ పాత రెండు నోటు సీరియస్‌గా ఇచ్చాను ఆ వ్యక్తికి. వాడు ఎగా దిగా నోటువంక చూచి లాభం లేదు మరొక టిమ్మన్నాడు. మండిపోయింది నాకు. ఇందాక మీరేకదండి నాకు అంట గట్టింది— మీరే తీసుకోనంటే ఎలా అని కోపంగా చూచాను.

అతను నా వంక కొరకొరా చూచి దిగా లుగా మళ్ళీ షెల్ఫ్‌లో ఆ స్పెషల్ ప్లేస్‌లో పెట్టాడు మరెవ్వరి కివ్వడానికో. చిల్లర తీసుకొని బయటపడ్డాను.

లీలగా 'అంతులేనికథ' సినిమా గుర్తు కొచ్చింది.




పోలీసు థాణా దగ్గర. హెడ్ కానిస్టేబుల్ పాపారావు, కునుకుపాట్లు పడకుండా గంటకోసారి ప్రక్కగావున్న పాకలో ఫ్రీగా టీ త్రాగి మరీ డ్యూటీ స్ట్రిక్ట్‌గా చేస్తున్నాడు. అప్పుడప్పుడు తన బైనాక్యులర్ కళ్ళతో రోడ్ చివరవరకు చూస్తున్నాడు. అప్పుడే మలుపుతిరిగి యిటుగా వస్తున్న వాన్‌ని చూసేసరికి పాపారావు ముఖం వెయ్యికాండిల్స్ బల్బులా వెలిగింది. ఆ వాన్ నెంబరు తనకుగుర్తే. ప్రతి శనివారంరాత్రి దాదాపుగా ఇదే సమయానికి ఇటుగా వెళుతుంది. ప్రతిశనివారం కావాలనే డ్యూటీ ఇక్కడ వేయించుకొంటున్నాడు.

వాన్ దగ్గరగా వచ్చి ఆగింది. అందులో నుంచి నల్లసూటు వేసుకున్నవ్యక్తి క్రిందికి దిగి పాపారావు దగ్గరగా వచ్చాడు. కోటులో నుంచి పర్సు తీసి, అందులో నుంచి అయిదు పచ్చనోట్లు తీసి ఇచ్చాడు.

"ఈ రోజుతో ఇక్కడ మా ప్రోగ్రాం అయిపోయింది. ఇక ఇటువైపు మాకు పనిలేదు. ఇంతకాలం మాతో సహకరించి నందుకు థాంక్స్" అన్నాడు సూటు వాలా.

పాపారావు ఆశగా మళ్ళీ పర్సు వంక చూశాడు. సూట్‌వాలా పర్సులో నుండి మరో రెండు పచ్చనోట్లు తీసి "ఇది బక్షీస్" అని పాపారావుకి ఇచ్చి వాన్‌లో కూర్చు న్నాడు.

పాపారావు సెల్యూట్ చేశాడు.

ఆ వూరిలో వయసొచ్చిన ఆడపిల్లలు అంతర్థానమవుతున్నారు. ఊరంతా గగ్గోలుగా వుంది. ప్రజలు పోలీస్‌డిపార్ట్‌మెంటుని దుయ్యబడుతున్నారు. తల్లితండ్రులు తమ పిల్లల్ని బయటికి పంపడానికి భయపడు తున్నారు. ఊరిచివర పోలీస్ చెక్‌పోస్టు పెట్టారు. ఏవాహనమైనా ఊరినుండి బయ టకు వెళ్ళాలంటె ఆ త్రోవగుండానే వెళ్ళాలి. ఆ వాన్‌లో ఆడపిల్లలు పై రాష్ట్రాలకు రవాణా చేయబడుతున్నారనే విషయం పాపారావుకితప్ప వేరెవరికీ తెలియదు.

పాపారావుకి చెప్పరానంత సంతోషంగా వుంది. ఈ డ్యూటీవల్ల దాదాపుగా అయిదు వేలు సంపాదించాడు. పెద్దమ్మాయి పెళ్ళి చేయొచ్చు. అందుకే ముహూర్తాలు వచ్చే నెల పెట్టుకొన్నారు. కాని అంతలోనే యిక ఆ వాన్ యిటువైపు రాదని గుర్తుకొచ్చి ఎంతో విచారం కలిగింది. మరో రెండు నెలలు ఈ వ్యాపారం జరిగుంటె రెండవ అమ్మాయి పెళ్ళి కూడా చేసుందేవాడిని అను కొన్నాడు.

ఇంటికి చేరుకొన్న పాపారావుకి కంగారుపడుతూ భార్య ఎదురొచ్చింది. గుడికి వెళ్ళిన పెద్దమ్మాయి ఇంకా తిరిగి రాలేదంది. టైము అప్పుడే రాత్రి పద కొండు గంటలు కావస్తున్నది. పాపారావు కంగారుగా, గుడి దగ్గరకు పరుగెట్టాడు. గుడి తలుపులు మూసి వున్నాయి. గుడి మెట్లమీద ప్రక్కగా కూర్చొని కునికిపాట్లు పడుతున్న బిచ్చగాడ్ని ఆరాతీశాడు. పసుపు లంగా, తెల్లవోణీ వేసుకొన్న ఒకమ్మాయి కంగారుగా వేన్ ఎక్కడం చూశానన్నాడు. వాన్ రంగు కూడా చెప్పాడు. పాపారావుకి ముచ్చెమటలు పోశాయి. సందేహంలేదు, ఆ అమ్మాయి తన పెద్దకూతురు. ఆ వేన్.. అదే వేన్. ఇందాక ఊరు దాటిపోయిన వాన్‌లో తన కూతురు... కూడా వుందన్న మాట. అంతే! పాపారావు స్పృహతప్పి నేలమీద పడిపోయాడు.

చిత్తజల్లు సూర్యకళ